| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : కలగ కృష్ణమోహన్ | | | సంగీతం | : కె. రామాచారి |

# 46. ఇలా వచ్చి

ప॥ ఇలా వచ్చి గుండెలపై ఒక్కసారి వాలిపో
నీ గుండెలయలో నే ప్రేమగీతి రాస్తా
అలా నా కళ్లలోకి చూస్తూనే ఉండిపో
నీ చూపుల వెలుగుల్లో లోకాన్ని చూస్తా ॥ ఇలావచ్చి ॥

చ॥1 తలిరాకు పొదరిళ్ల కదిలే తొలి వెలుగులా
పూలపొదల తీగెసాగు తేటిపాటలా
ఇలా వచ్చి ఎపుడైనా; ఒక్కసారి చూసిపో
కాసేపు మైమరచి నిన్ను నేను చూస్తా ॥ ఇలావచ్చి ॥

చ॥2 ఏవేళా నను వీడని తోడువంటి ఊహలా
ఏనాడూ వసివాడని వలపుతావిలా
ఇలా వచ్చి నిదరవేళ; నన్ను పలకరించిపో
సెలవైతే నీకలలో పరిమళమై లేస్తా ॥ ఇలావచ్చి ॥